## అర్ధరాత్రి నంద్యాల టౌన్‌లో పోలీసు స్టేషన్లను.. ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**నంద్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** అర్ధరాత్రి నంద్యాల టౌన్‌లో గల పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆకస్మిక తనిఖీలు చేశారు. స్టేషన్ నందు గల రికార్డులను పరిశీలించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లకు నైట్ బీట్ సిస్టంను రివ్యూ చేసుకోమని, క్రైమ్ ప్రోన్ ఏరియాల గురించి ఎస్‌హెచ్‌ఓ లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ఆక్టివ్‌గా ఉండే రౌడీ షీటర్స్‌పై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. రాబోఏ వినాయక నిమజ్జనానికి సంభంధించిన మతపరమైన చోట్ల, రాజకీయ ఏరియా వారితో చర్చించి నిమజ్జనానికి సంభంధించి ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పట్టణంలో వాహానాల తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

## వినాయక విగ్రహాల నిమజ్జన ఘాట్ పరిశీలన

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** నగరంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం నిర్వహించే కెసికెనాల్ వినాయక ఘాట్‌ను గురువారం కమిషనరు పివి రామలింగేశ్వర్ అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక నిమజ్జన ఘాట్ వద్ద ప్రారంభమైన పిచ్చిమొక్కల తొలగింపు పరిశుభ్రత వంటి పారిశుద్ధ్య పనులను కమిషనరు పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించి నగర పాలక చేపటా ్టల్సిన చర్యలపై చర్చించారు. లోటుపాట్లు లేకుండా పకడ్బంది అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషనరు అధికారులకు అదేశించారు. అనంతరం అధికారులతో కలిసి కమిషనరు 17,18 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పలు సమస్యలపై చర్చించారు.

**మురుగుకాల్వకు అడ్డంకి తొలగించండి:** నగరంలో కిమ్స్ హాస్పిటల్ సమీపంలో మురుగుకాల్వను కొందరు ప్రైవేట్ వ్యక్తులు అడ్డంకి పెట్టినట్లు కమిషరు దృష్టికి రాగ గురువారం అధికారులతో కలిసి ఆయన ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. మురుగు కాల్వ ప్రవహానికి అటంకం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనరు అధికారులను అదేశించారు. కార్య క్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, డిసిపి సంధ్య, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, డిఈ నరేష్, ఏఈ జనార్ధన్, భానుప్రకాష్ , ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్‌సూపర్‌వైజర్ శబ్రిష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో గురువుస్థానం.. మహోన్నతం

**- సాంకేతికతకు అనుగుణంగా ఉపాధ్యాయులు సమీకరణ చేసుకోవాలి : జిల్లా కలెక్టరు**



**కర్నూలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** సమాజంలో గురువుస్థానం మహోన్నతమని సర్వేపల్లి రాధకృష్ణన్ జీవితాన్ని విద్యార్థులు, గురువులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత ్సవం సందర్భంగా కలెక్టరేట్ సునయన అడిటోరియంలో గురుపూజోత ్సవ కార్యక్రమం ఏరా ్పటు చేశారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వేపల్లి జయంతిని పురష్కరించుకొని ప్రతి సంవత ్సరం సెపె ్టంబర్ 5ను ఉపాధ్యాయ దినోత ్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ద్వారా సర్వేపల్లి రాధకృష్ణన్ గారిని గౌరవించుకోవడంగా భావించి ప్రతి సంవత ్సరం అనవాయితీగా చేస్తున్నామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయుడిగా, ప్రొఫెసర్‌గా, ఫిలాసఫర్ లాంటి స్థానాలతో పాటు దేశంలోనే ఉన్నతమైన స్థానాలు లాంటి ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతి స్థానాలను సాధించారన్నారు. అదేవిధంగా దేశంలో అత్యున్నతమైన పురష్కారమైన భారత రత్న కూడ తీసుకోవడం జరిగిందన్నారు. "మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ" అని తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయునికి మన సాంప్రదాయాల ప్రకారం అంతటి గౌరవ స్థానాన్ని ఇచ్చామన్నారు. ప్రతి విద్యార్థి ఒక రోజులో 8 గంటల సమయం పాఠశాలలోనే గడుపుతాడని తన లైఫ్ సైకిల్ ప్రకారం ఒక విద్యార్థి 23 సంవత ్సరాల వరకు చదువుకుంటే 1/3 భాగం జీవితం ఉపాధ్యాయులతో పాఠశాలలో గడుపుతారని అదేవిధంగా ఉపాద్యాయులు కూడ తన సొంత పిల్లలతో సమయం గడపడం కంటే విద్యార్థులతోనే వారి జీవితంలో 1/3 భాగం సమయం గడుపుతారన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఉన్న సందేహాలను వారికి అర్థమయ్యేవిధంగా చెప్పడంతో పాటు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసి మార్గదర్శనం ఇచి ్చనట్లయితే వారు ఉన్నత స్థానంలో ఉంటారని కలెక్టరు ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను మెగా డిఎస్సీ ద్వారా భర్తీ చేయనుందన్నారు. టీచర్లు లేని ప్రాంతాల్లో వర్చువల్‌గా పాఠాలు చెప్పెవిధంగా డిఈఓ కార్యాలయంలో గానీ లేదా ఇతర ప్రదేశాల్లో గానీ వర్చువల్ ల్యాబ్‌మెకానిజంను ఏర్పాటు చేయాలని అదేవిధంగా వాటిని రికార్డు చేసి టీచర్‌లు లేని ప్రాంతాల్లో విద్యార్థులకు విడియోరూపంలో ప్రదర్శించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓను కలెక్టరు అదేశించారు. పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ తల్లి ప్రాణం పోస్తే తండ్రి ఏవిధంగా భద్రతను కల్పిస్తారో అదేవిధంగా గురువు కూడ విద్యార్థులకు జీవితంలో ఏవిధంగా రాణించాలో అనేది నేర్పించడం జరుగుతుందన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశంలోనే ఉన్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిలో దేశానికి సేవలు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడ వారి బాటలోనడిచి దేశానికి ఉపయోగపడాలన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 1962 సంవత ్సరం సెప్టెంబర్ 5 నుంచి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాద్యాయ దినోత ్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. పేద బ్రహ్మణ కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డా.సర్వేపలి ్ల రాధాకృష్ణన్ పట్టుదలను విద్యార్థులు స్ఫూరి ్తగా తీసుకోవాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ "మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ" అనే వ్యాఖ్యాలను మనపెద్దవారు చెప్పడం జరిగిందని గురువులకు తలి ్లదండ్రుల తరువాత అంతటి స్థానం కల్పించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందజేసిన 23 మంది ఉపాధ్యాయులకు కలెక్టరు, ఎమ్మెల్సీ, కర్నూలు ఎంపీ, పాణ్యం శాసన సభ్యులు సర్టిఫికెట్, శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కె శామ్యూల్, జడ్పీటిసి ఎస్ ప్రసన్నకుమార్, 17వ వార్డు కార్పొరేటర్ కె పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి.. వినాయకులను పూజిద్దాం

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించి మట్టి వినాయకులనే పూజిద్దామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం పాతబస్టాండ్‌లోని శ్రీవాసవీ ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టరు శేషు ఫణిశెట్టి ఆధ్వర్యంలో 2000 వేల మట్టి వినాయకులను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య దేవకి వెంకటేశ్వర్లుతో కలిసి పంపిణి చేశారు. ఈసందర్భంగా టీజీ వాసవి ఏజెన్సీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం గత పది సంవత ్సరాలుగా కృషిచేస్తు మట్టి వినాయకలను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. పర్యావరణానికి హాని కల్పించే ప్లాస్టిక్ పిఓపి పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తు వాటి వాడకం తగ్గిస్తు వాటి పట్ల దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని టీజీ వెంకటేష్ అన్నారు. వాసవి ఏజెన్సీ వారు చేపట్టిన ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని మట్టి వినాయకలను పూజించేందుకు ప్రజలను ప్రోత్సహించాలని టీజీ వెంకటేష్ కోరారు. ఈకార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, జిల్లా ఆర్యవైశ్య నాయకులు శేషగిరి శెట్టి, ఆవోపా నాగేశ్వర్‌రావు, జవహర్‌బాబు, సురేష్, పురుశోత్తమ్, లగిశెట్టి కిరణ్, అవినాష్ శెట్టి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో.. అన్నదాతలకు తీవ్ర నష్టం..!

- చేతికొచ్చిన పంట నీటిపాలు..
- భారీ వర్షాలతో నీట మునిగిన పంటలు
- తక్షణమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకోలు



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే దంచి కొట్టిన వర్షాలు..ఆ తర్వాత కొన్ని రోజులు వర్షాలు పడలేదు..ముందు వర్షాలకు కొంతమంది రైతులు పంటలు వేశారు..తీరా వర్షాలు రాకపోవడంతో ముందు వేసిన పంటలో అంతంత మాత్రమే చేతికి రావడంతో తర్వాత వచ్చిన వర్షాలకు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ వర్షాలతో అంతంత మాత్రం పంటలు చేతికి వచ్చినా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికి వచ్చిన పంటలు నిండా నీట మునిగి సగానికి పైగా వాడిపోయి పూత, కాయ రాలిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. కాస్తో కూస్తో వచ్చిన పంట కూడ నీటిపాలు కావడంతో రైతులకు కష్టాలు తప్పలేదు. పంటలు కోతకు వచ్చే సమయంలో ఇలా ఊహించిన రీతిలో భారీ వర్షాలు కురవడంతో పత్తి, ఉల్లి, సజ్జ తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పత్తి పంట కాయపై ఉండడంతో మరో వారం రోజుల్లో పత్తి ఇంటికి వచ్చే సమయంలో భారీవర్షాల వల్ల కాయలు కుళ్లిపోయి రాలిపోయాయని అలాగే ఉల్లి పంట తీసి కల్లాల్లో అరబోసుకున్న సమయంలో భారీ వర్షాలు రావడంతో సగం పంట నేలపాలై సగం పంట చేతికి వచ్చిందని అలాగే సజ్జ, కొర్ర పంటలు సైతం చాలా ఎకరాల్లో నేలకొరిగిందని పలుగ్రామాల రైతులు వాపోతున్నారు. రైతులు భూమిని నమ్ముకొని వేసిన పంటలు చేతికి రాకుండానే నేల నీటి పాలయ్యాయని కనీసం తాము పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని తమను ప్రభుత్వం ఆదుకోకపోతే అప్పుల ఊబిలోకి కూరుకుపోవాల్సిందేనని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారులు తమ పంటలను పరిశీలించి ఉన్నతాధికారులకు తక్షణమే నివేదికలు పంపాలన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నష్టపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ.20వేలు చొప్పున నష్ట పరిహారం అందేలా ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని ప్రతిపక్ష, వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక మాదవనగర్‌లోని నారాయణ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు నిర్వహించిన వేడుకల్లో ముందుగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవుడి తరువాత స్థానం గురువుకు ఉంటుందని విద్యార్థి అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకమన్నారు. రాధా కృష్ణన్ జయంతి రోజున రోజువారి బోధనలు కాకుండా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తమ పాఠశాల ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటారని తెలిపారు. తమ గురువులను విద్యార్థులు గౌరవంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. వేడుకల్లో విద్యార్థులు, టీచర్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.




## వరుణుడు కరుణించాడు..

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**మిడుతూరు, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** వరుణుడు కరుణించాడు... రైతుల్లో సంతోషకరమైన వాతావరణం నెలకొందని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నేషనల్ అకాడమీ అగ్రికల్చర్ రీచార్జ్ మేనేజ్‌మెంట్, ఐకార్ జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో, ఎస్‌సీఎస్‌పీ పథకం కింద వ్యవసాయ సంబంధిత ఉపకరణాల కిట్లు పవర్ స్ప్రేర్లు, నీ మా పవర్ ఫొడర్, బూమ్ పవర్ పొడర్, టార్చ్‌లైట్, టార్పాలిన్ కవర్లను ఎమ్మెల్యే చేతులమీదుగా ఎస్సీ సామాజికవర్గ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడు పడుతున్న వర్షాలు సీఎం చంద్రబాబునాయుడిని విమర్శించే వారికి చెంపపెట్టు లాంటిద న్నారు. 75 యేళ్ల వయస్సులో కూడా ప్రజాసేవ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమ పడుతున్నారన్నారు. వరద బాధితుల కోసం రాత్రి, పగలు అక్కడే ఉంటూ ప్రజల యోగక్షేమాలు ప్రత్యక్ష్యంగా తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం అక్కడికక్కడే..

2లో

# నంద్యాల్లో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణంనకు శ్రమిస్తాం-యంపిబైరెడ్డిశబరి

**: గత వైసిపి పాలనలో పేదలకు వైద్యం దూరం**
**: యంపి నిదులతో అసుపత్రిలో మౌళిక వసతులు కల్పిస్తా**



**నంద్యాల, సెప్టెంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లాలో క్యాన్సర్ రోగులు అదికమైనారని కేంద్రములో, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వంను ఒప్పించి నంద్యాల కాన్సర్ రోగుల కోసం ఇక్కడే క్యాన్సర్ అసుపత్రి నిర్మాణమును శ్రమిస్తామని మంత్రి యన్ యండి ఫరూక్, నంద్యాల యంపి బైరెడ్డి శబరి అన్నారు. గురువారము నంద్యాల ప్రభుత్వ అసుప త్రిలో కలెక్టరు అద్యక్షతన అసుప త్రి అబివృద్ధి కమిటి సమావేషము నిర్వహించారు. ఇందులో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్, యంపి బైరెడ్డి శబరిలు పాల్గొన్నారు. ఈసందర్భముగా యంపి మాట్లాడుతతూ నంద్యాలలో గత వైసిపి పాలనలో ప్రభుత్వం అసుప త్రి అంటేనే భయపడేవారని వామ్మో నంద్యాల ప్రభుత్వం అసుపత్రికా అక్కడికి వెళ్లితే లేని రోగాలు వస్తాయని భయపడే వారు అది నేటికి ఉందని ముందుకు రోగులకు అ భయాన్ని పోగొట్టాలన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామారాజ్యం వచ్చిన కొందరు వైద్యలకు అ వైసిపి వాసనలు పోగొట్టుకోలేదని కొందరి వైద్యలపై యంపి అసహనము వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పుణ్యమా అని రోగులకు ఇక్కడ అందని ద్రాక్ష పండులాగా ఉండేదని అన్నారు. గత ముఖ్యమంత్రి అది చేస్తాం ఇది చేసా ్మతని చెప్పి ఏదీ చేసిందిలేదని అరోపిం చారు. అందుకే ముందుకుగా అసుపత్రిలో అన్ని పరికరాలు ఏర్పాటుకు మంత్రితో పాటు కలెక్టరుతో చర్చించి మౌళిక వసలు ముందుగా కల్పిస్తామన్నారు. తన యంపి నిదులు వెచ్చించి ఇక్కడి పరికరిలు కొనుగోలు చేయిస్తామన్నారు. నంద్యాల జిల్లా క్యాన్సర్ రోగము వచ్చి జనము మరణిస్తున్నారని దానిని బాగు చేయించుకోవడానికి ఇతర రాష్ట్రాలకు వెల్లి లక్షలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. అందుకు ఇక్కడ క్యాన్సర్ అసుపత్రి మంజూరు శ్రమిసా ్తమన్నారు. వైద్యులు దేవుళ్లతో సమానమని ఇక్కడకు ఎక్కువ మండి నిరుపేదలే వచ్చేదన్నారు. వారిక మెరుగైన వైద్యం అందకపోతే ఎలా అని అమె ప్రశ్నించారు. ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు వైద్యం అందించిన తర్వాత మందులు కూడగా ఉచితంగా అందించాలని అదేశాలు ఉన్నా కొందరు డాక్టర్లు సిటీస్కాన్, మందు బయటకు రాయడమేంటిని యంపి శబరి డాక్టర్లను నిలదీశారు గతంలో నాటి సియం జగన్ నంద్యాలకు వచ్చినప్పుడు ప్రభుత్వం అసుపత్రిలో సిటీ స్కాన్, యంఆర్ఐ, బెడ్‌స్కాన్‌లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి గాలికి వదివేవారని యంపి అన్నారు గత ప్రభుత్వంలో వారికి అదాయం వచ్చే పనులు మాత్రమే ఇక్కడ చేశారు కాని పేదల రోగుల కోసం ఏమి చెయ్య లేదన్నారు. సులబ్ కాంప్లెక్సు మధ్యలో అగిపోవడము వల్ల రోగులు వారి బందువులు అసుపత్రికి వచ్చి ఎన్నో కష్టాలు పడతున్నారని వాటి నిర్మాణము త్వరలో పూరిత అయ్యేలా చూడాలని కోరారు. మరుగు నీటినిల్వ పిచ్చి మొక్కలు పందులు దోమలు అవాసంగా అపరి శుభ్రత కు నిలయంగా నంద్యాల ప్రభుత్వం అసుప త్రి ఉండటము చాలా బాదకలుగుతుందన్నారు. వెంటనే సమస్య పరిస్కారము చేయాలని మంచి వాతావరణము అసుపత్రి అవరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తక్షణమే తాగునీటి వసతి శాశ్వత నీటి వసతి ప్రభుత్వం అసుపత్రికి కల్పించేందుకు మంత్రి యన్‌యండి ఫరూక్ జిల్లా కలెక్టరు ద్వారా చేస్తామని యంపి చెప్పారు. టిడిపి పాలన మంత్రి యన్‌యండి ఫరూక్ ప్రత్యేక కృషి వల్ల నంద్యాలప్రభుత్వ అసుపత్రి 30పడకలునుంచి 300 పడకల అసుపత్రిగా అప్ గ్రేడ్ అయిందని ప్రస్తుతము 500 పడకల అసుపత్రిగా మంత్రిఫరూక్ నాయకత్వంలో అప్‌గ్రేడ్ కావడము సంతోషమన్నారు.

## వరుణుడు కరుణించాడు..

**(మొదటి పేజీ తరువాయి ) :** నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయని, ఇప్పుడు వాటిని గాడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడిపించే అవకాశం సీఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. అంతేగాకుండా గత ఎన్నికలలోఎన్న మా గెలుపులో మాకు తిరుగులేని మెజార్టీని మిడుతూరు ఇచ్చిందని, ఇక్కడి ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. అంతేగాకుండా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాల కోసం నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా మిడుతూరువాసుల కల ఎత్తిపోతల పథకమని, త్వరలో ఆ కోరిక నెరవేరుతుందన్నారు. ప్రస్తుతం రైతుల శనగ పంట సాగుకోసం ఎదురు చూస్తున్నారని, వారికి సకాలంలో అంటే సెప్టెంబర్ 25వ తేదీలోగా శనగల విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా రైతుల సౌకర్యం కోసం సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతుగా ఎంపికైన నాగరాజును ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, సర్పంచ్ జయలక్ష్మమ్మ, చెరకు చెర్ల రగురామయ్య, కాశ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇంతియాజ్, స్వామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, రామేశ్వరరెడ్డి, పారిశ్రామికవేత్త జయరాముడు, నాగేంద్రుడు, పలచాని మహేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, చాంద్‌బాషా, ఎస్ఐ ఓబులేష్, ఎన్‌ఏఏ ఆర్ఎం ప్రతినిధులు బాలకృష్ణ, రమేష్‌నాయక్, విజయశేఖర్, పీరునాయక్, విజయేంద్రరెడ్డి, లక్ష్మణ్, శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

**– ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా వేడుకలు...**

**వెల్దుర్తి,సెప్టెంబర్5,ప్రభాతవార్త**

భారతరత్న భారతదేశ ప్రథమపౌరుడు డాక్టర్ సర్వేపల్లిరాధాక్రిష్ణన్ పుట్టినరోజు సందర్బంగా నిర్వహించే ఉపాధ్యాయదినోత్సవం (గురుపూజోత్సవం)ను గురువారం వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.స్థానిక హరిజనవాడ ఎంపిపిఎస్ పాఠశాలలో వెల్దుర్తి ఎస్‌బిఐ మేనేజర్ విక్రమసింహారెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ సంధ్య,సిబ్బంది ఓబులేషుతో పాటు ఆ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు,ఎస్.బోయినపల్లి హైస్కూల్‌లో హిందీ ఉపాధ్యాయులు ఎం.ఖాజాబేగ్‌ను, వెల్దుర్తి సత్యసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో హెచ్ఎం గఫూర్‌ను కరస్పాండెంట్ జి.వి.రమణయాదవ్ ఆధ్వర్యంలో సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేశారు.ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బడి,బాధ్యతే కాదు భవిష్యత్‌ను నిర్ణయించిన ప్రధాతలు గురువలని అన్నారు.ఈ కార్యక్రమంలో గురువులు మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**–ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు**

సానిక శ్రీవిద్యానికేతన్,సత్యసాయి,శర్మాస్ యుపి,శారదవిద్యానికేతన్,పద్మవిద్యావికాస్ పాఠశాలల్లో ఉపాధ్యాయదినోత్సవం సందర్బంగా గురుపూజోత్సవం నిర్వహించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు జి.శంకరయ్య,జి.రమణాచలం,జి.హరినాథ్, జి.రమణయాదవ్,గఫూర్, రంగమ్మమేడం, దుర్గ,శిల్ప,జలప్రతాప్,కాత్యాయినీ,జి.హరినాథ్,బడేసాహెబ్,ఉపాధ్యాయులు అల్లబకాష్ పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

**క్రిష్ణగిరి,సెప్టెంబర్5,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ వెంకటగిరి నాగేంద్రపై అదే గ్రామానికి చెందిన బోయ కొత్తమిద్దే మహేంద్ర దాడి చేశాడని పోలీసులకు పిర్యాదు చేశాడు. బాదితుడు తెలిపిన వివరాల మేరకు అంగట్లో సరుకులు తీసుకొన్న మహేంద్రను డబ్బులు అడగగా నీకు నేను డబ్బులు ఇవ్వాల అని పరుష పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడి రాయితో కొట్టాడు.దాంతో అతనుకు గాయం అయింది.చికిత్స నిమిత్తం వెల్దుర్తి ప్రభుత్వ ఆ సుపత్రికి వచ్చి చూపించుకొని మెరుగైనా చికిత్స చేసుకోవాలని డాక్టర్లు చెప్పగా కర్నూలుకు వెళ్లి చూపించుకొని గురువారం రోజు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు.బాదితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ మల్లికార్జున తెలిపా రు.

## ఆకుమచ్చ తెగులు నివారణ మందులు వాడాలి

**ప్యాపిలి సెప్టెంబరు5ప్రభాతవార్త:** టమోట పంటలో ఆకుమచ్చ తెగులు, బ్యాక్టిరియల్ బ్లైట్ ఎక్కువగా ఉందని నివారణ కుఓసం బ్లోటిక్స్ మూడు గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ 0.5 గ్రాము లేదా కోస్‌డ్ రెండు గ్రాములు పెర్‌లిట్ లేదా బ్లూకాపర్‌కు సంబంధించిన తెగులు మందును రైతులు పిచికారి చేసుకోవాలని ప్యాపిలి ఉద్యాన పరిశోధన సంస్థ శాస్త్రవేత్త రాగూరు నాయక్ కోరారు. మండల పరిధిలోని పెద్దపూదెళ్ల, పోతుదోడ్డి, ప్యాపిలి పట్టణంలో రైతులు సాగు చేసిన టమోట పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టమోట పంటలో ఆకుమచ్చ తెగులు ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగులో మచ్చలు ఏర్పడి ఆకులు మాడి పోతాయని తెలిపారు. తేమ ఉన్న సమయంలో చల్లని వాతావరణంలో, ఎక్కువగా ఉన్న సమయంలో తెగులు ఎక్కువగా వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ చిక్కుడు పంటతో పంట మార్పిడి చేయడం వల్ల బ్యాక్టీరియా ఎండు తెగులు కొంతవరకు తగ్గుతుందని ఆవాలు, బంతి, ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేయడం వల్ల నులి పురుగుల ఉధృతి తగ్గిపోతుందని స్పష ం ఏశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, డోన్ ఉద్యానవన అధికారి కళ్యాణి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

**బనగానపల్లె, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో విదా ్యర్థులకు పుస్తకాలు మరియు పెన్నుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. నందవరం గ్రామ జనసేన పార్టీ నాయకులు రాఘవేంద్ర, మహమ్మద్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మరియు నందవరం గ్రామ తెలుగుదేశం పార్టీ యువనాయకులు నాగార్జునరెడ్డిలు హాజరై పాఠశాలలోని 17 మంది ఉపాధ్యాయులను సన్మానించి విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్బంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని వారు ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా ఎదిగిన తీరు ప్రశంసనీయమని వారు తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవించాలని, గురు దేవోభవ గురు సాక్షాత్తు పరబ్రహ్మ అన్న విధంగా గురువులను దేవుళ్లతో సమానంగా చూడాలని వారు నేర్పించిన పాఠాలను శ్రద్దగా విని విద్యార్థులు అందరు ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయులందరిని శాలువలతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు జనసేన పార్టీ నాయకులు మారుతి, సుబ్బు, రమణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు

**వెల్దుర్తి,సెప్టెంబర్5,ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలో ఐసిడిఎస్ వెల్దురి ్త ప్రాజెక్టు సిడిపిఓ లూక్,సూపరవైజర్ సునీతల ఆధ్వర్యంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారం తినడం వల్ల విటమిన్లు పుష్కలంగా ఉంటాయన్నారు.గర్బవతులు శక్తివంతమైన శిశువుకు జన్మనిస్తారన్నారు.బాలింతలు సైతం ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శిరీష,సులోచన,ఆదిలక్ష్మీ, ఈదమ్మ, జ్యోతి,సరస్వతి,రేణుక,సుజాత,షమీన,ఏఎన్‌ఎంలు రంగవల్లి వెంకటేశ్వరమ్మ,మహిళా పోలీసులు మమత,పార్వతి,సుహాసిని,గర్బవతులు,బాలింతలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానానికి కల్పతరువు విద్య నేర్పే గురువు

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 5, ప్రభాతవార్త**

గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర,గురుసాక్షాత్ పరబ్రహ్మ అంటే మన పురాణలలో ఎంతో గొప్పగా వర్ణించిన గురువుని ఒక గురువు మాత్రమేనని, జ్ఞానానికి కల్పతరువు విద్య నేర్పే గురువు అని విద్యా కమీటి చైర్మెన్ పిల్లల కరిముల్లా అన్నారు.జూపాడుబంగ్లా మండలం పారుమంచాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పట్టానికి పూలమాలు వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ప్రజలందరికీ ఉత్తమ సమాజాన్ని నిర్మించడమే గురువు భాద్యత అన్నారు. మాత ృదేవోభవ.పిత ృదేవోభవ.ఆచారదేవోభవ అన్నారని,అందుకే పెద్దలు,తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుదేన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకు ఉపాధ్యాయ వృతి పట్ల అభిమానం అన్నారు.దేశాన్ని తీర్చి దిద్దే మేధావులు ఉపాధ్యాయులే అని ఆయన నమ్మేవారన్నారు.చదువు పట్ల శ్రద్ధ,భక్తి, గురువు పట్ల గౌరం ఉండడం ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు మగ్బూల్ బాష మాట్లాడుతూ నేటి కాలంలో ఉపాధ్యాయుల పట్ల ఒక రకమైన చులకన భావం కలుగుతుందన్నారు. విద్యార్థులకు టీచర్లంటే భయం,భక్తి లేకపోవటం,వారి పట్ల అసభ్యకర వ్యాఖ్యానాలు చేయటం జరుగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పిల్లలు చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉపాధ్యాయులు సరైన దిశను నిర్దేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తడకల రసూల్, తెలుగు వెంకటరమణలు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువులే : శ్రీధర్‌రెడ్డి

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**



విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువులేనని, సమాజానికి ఉత్తమమైన పౌరులను తయారు చేసి అందజేసేది ఉపాధ్యాయులేనని శ్లోక(సిబిఎస్ఈ) పాఠశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్లోక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వహించిన సమావేశంలో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నడవడికను చక్కదిద్ది, అక్షర జ్ఞా ్నాన్ని అందజేసి, వారికి భవిష్యత్ మార్గనిర్దేశనం చేసి సమాజాభివృద్ధికి విద్యార్థులు ఏవిధంగా తోడ్పడాలనేది గురువులు నేర్పుతారన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ కవితారెడ్డి, శ్రీదేవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**: మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్**

**: విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**ఆత్మకూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులను సమాజంలో గౌరవించే విధంగా ముందుకు వెళ్లాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ పేర్కొన్నారు గురువారం పట్టణంలోని రహమత్ నగర్ లో మండల ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఉర్దూ ఉపాధ్యాయులకు పూలమాలలు దుశాల్వలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఏర్పాటు సమావేశం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ చాంద్ బాష ఎన్నో సేవలు అందించారని కొనియాడారు ఉపాధ్యాయ వృత్తిలో ఎందరికో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదని, ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకుడు అని అన్నారు,విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాస్మిన్, ముబీనా పర్వీన్, అంతుల్ వహాబ్, సచివాలయ విద్య సంక్షేమ, అరోగ్య శాఖ మరియు మహిళా సంరక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**ఆదోని,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ఉచితంగా 600మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి,కార్యదర్శి సైఫుల్లాలు తెలిపారు. గురువారం పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రజలకు మట్టి విగ్రహాలను రోటరీక్లబ్ సభ్యులు అందచేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కార్యాలయంలో కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందచేశారు. అలాగే డిఎస్పీ సోమన్నను కలిసి విగ్రహాన్ని అందచేశారు. ఈ సందర్బంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పట్టణంలో 600మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పండుగలను ఘనంగా నిర్వహిస్తూ భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. రోటరీక్లబ్ ఆద్వర్యంలో సమాజ సేవా దృక్పథంతోనే పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు,మొక్కలు నాటే కార్యక్రమం,క్రీడా పోటీలు ఇలా ఎన్నో కార్య క్రమాలను రోటరీక్లబ్ ఆద్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా అనేక అనర్థాలు జరిగే ప్రమాదం ఉందని కావున మట్టి విగ్రహాలతో కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహాల పంపిణీ ప్రాజెక్టు ఇంచార్ ్జలు రఘునాథ్‌రెడ్డి,ఇతేష్,రోటరీక్లబ్ సభ్యులు జీవన్‌సింగ్,సునీల్‌రెడ్డి,భరత్‌షా,ప్రశాంత్ గాంధీ,విట్టా మురళీధర్,శ్రీధర్‌రెడ్డి,రాయచోటి సుబ్బయ్య,పద్మనాభయ్యశెట్టి, వీరేష్‌స్వామి, సోమశేఖర్‌రెడ్డి,విజయ్‌కుమార్,విట్టా రాజేష్,షణ్ముఖ,శివరాం,హుస్సేన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులను మించిన శిష్యులు కావాలి

**– చరవాణిలో వినడం కంటే పేపర్ పుస్తకాల్లో చదవడమే జ్ఞానం – మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**



విద్యార్థులు తమ ఉపాధ్యాయులను మించిన శిష్యులు కావాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సూచించారు. అదే విధంగా విద్యార్థుల ప్రతి విజయం వెనుక తమ గురువులు తప్పనిసరిగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు న్యూస్ పేపర్లను, పాఠ్యపుస్తకాలను నిర్లక్ష్యం చేస్తున్నారని కేవలం మొబైల్ ఫోన్లకే పరిమితమవుతున్నారని ఆయన అన్నారు. చరవాణిలో వినడం కంటే న్యూస్ పేపర్లు, పాఠ్యపుస్తకాలను చదవడం ఉత్తమమని తద్వారా వారికి జ్ఞానం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే పాఠశాలలోని విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ కుటుంబం పాఠశాల అభివృద్ధి కోసం చేసిన కృషిని ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారిణి పి.స్వరూప గుర్తు చేశారు. తదనంతరం బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ ప్రథమ పౌరుడిగా సేవలందించడంతో ఆయన సేవలను ఆనాటి కేంద్ర ప్రభుత్వం గుర్తించి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించడం జరిగిందన్నారు. దీంతో ప్రతిఏటా సెప్టెంబర్ 5వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని బీసీ రాజారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఐ.ఎస్.పక్కీరారెడ్డి, టీచర్ నాగరాజు, ఎంఈవో స్వరూపరాణితోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**



పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అయా పాఠలశాల్లో అయా కరస్పాడెంట్‌ల నేతృత్వంలో ఘనంగా నిర్వమించారు. ఈసందర్బముగా పాఠశాల్లో పని చేస్తున్న టీచర్లను సన్మానించారు. కొన్ని పాఠశాల్లో దినోత్సవమును పురస్కరించుకుని జరిగిన వేడుకల్లో చిన్నారులు నృత్యము చేశారు అందులో బాగంగా ప్రగతి పబ్లిక్ సూ ్కలో కరస్పాడెంట్ యస్ఏ గఫూరు అద్వర్యలో వేడుకలు నిర్వహించారు. అలాగే చిన్నారులు నాట్యము చేశారు. అలాగే సప్తగిరి పాఠశాల్లో కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో వేడుకలు నిర్వహించి అందులో పని చేస్తున్న టీచర్లకు గిప్టులను అందించారు. అలాగే వికాస్‌స్కూలో కరస్పాడెంట్ వినోద్ కుమారు అద్వర్యములో వేడుకలు నిర్వహించారు. అలాగే చిదానంద పాఠశాలో కరస్పడెంట్ గురుస్వామి నేతృత్వంలో వేడుకలు నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే అదర్శ పాఠశాల్లో కరస్పాడెంట శ్రీనివాసయాదవ్ సారథ్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే శ్రీనివాసపాఠశాల్లో పాఠశాల్లో కరస్పాడెంట్ భూపాల్‌రెడ్డి అద్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**ఆదోని,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక విశ్వనారాయణ జూనియర్ ఒకేషనల్ కళాశాలలో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్బంగా అధ్యాపకులు,విద్యార్థులు అంత్యాక్షర పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మల్లికార్జున మాట్లాడుతూ అందరికి మొదటి గురువు అమ్మ మాతృదేవో భవ,పితృదేవోభవ అన్నది అక్షరసత్యమన్నారు. తల్లి,తండ్రి,గురువు దైవంతో సమానమన్నారు. తదనంతరం విద్యార్థులు అధ్యాపకులందరిని శాలువా,పూలమాలతో సన్మానించి బహుమతులు అందచేశారు.

## నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలి

**–ఇంచార్జీ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్**

**కర్నూలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** స్థానిక అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ డా.పిఎస్ షావలి ఖాన్, రిజిస్ట ్రర్ ప్రొఫెసర్ వి లోకనాథ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా వైస్ ఛాన్సురల్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్ మాట్లాడుతూ నేటి అధునిక సాంకేతిక యుగంలో ఉపాధ్యాయుల పాత్ర చాల కీలకమైందన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు అందించిన ప్రొత్సాహాన్ని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలతో కూడి నాణ ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందించే దిశగా కృషిచేయాలన్నారు. అలాగే నేడు వాట్సాప్ విద్యార్థులకు, మేధస్సు చురుకుధనాన్ని వినాశనం దిశగా తీసుకెళ్తుందని అది భావితరాల మనుగడకు ప్రమాదం అన్నారు. విద్యార్థులకు పర్యావరణ, సుస్థిరత వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుబాటులో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు పుస్తకపఠనం అలవాటు చేసుకొని జ్ఞానాన్ని అర్జించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. రిజి ష్ట్రర్ ప్రొఫెసర్ వి లోకనాధ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని తద్వారా జాతీయ నిర్మాణంలో వారి పాత్ర చాల ముఖ్యమైందన్నారు. ఎస్వీ యూనివర్శిటీలో తాను పరిశోధన విద్యార్థిగా ఉన్నప్పుడు తన గురువు అందించిన ప్రొత్సహాన్ని, సహకారాన్ని తాను మరువలేనన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.జహనారా, ఎన్ఎస్ఎస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** ఒక వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కేశవ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి చెంచుగూడెంకు చెందిన కుదుముల వెంకటేష్ ఈనెల 1న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, చుట్టు ప్రక్కల గ్రామాల్లో, బంధువులను విచారించినా అచూకి దోరకలేదని వెంకటేష్ భార్య రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కేశవ తెలిపారు.

## ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కొత్తపల్లి మండల ఎస్ఐ కేశవ తెలిపారు. ఆయన గురువారం మండల పరిదిలోని శివపురం, గోకవరం, బిఎన్ పాలెం గ్రామాల్లో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహ నిమజ ్జన మహోత ్సవం సందర ్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వకుండా శాంతియుత వాతావరణ ంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగేలా పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఏవరైనా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం కురుస్తున ్న వర్షాలకు ప్రజలు అనారోగ్యం పాలుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఏవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈకార్య క్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**– పాఠశాల కరస్పాండెంట్ యం.రామేశ్వరరావు**

**– శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**గడివేముల, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ యం.రామేశ్వరరావు పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి తెచ్చిన గుర్తింపు, గౌరవం మరువలేనిదన్నారు. తరగతి గదిలో దేశ భవిష్యత్ ఉంటుందని, చాటి చెప్పిన ఆచార్యుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని చెప్పారు. మొట్టమొదటి ఉప రాష్ట్రపతిగా 1952లో మరియు రెండో రాష్ట్రపతి 1962 నుంచి 1967 మధ్య విధులు నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఉపాధ్యాయుడిని గౌరవించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠవాల ఏఓ యంబిఎస్ రాఘవేంద్రరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించిన ఆర్డిప్ సంస్థ సభ్యులు**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజంర మాలిక్ సూచించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని సాయి జూనియర్ కాలేజీలో మీకు తెలుసా హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఆర్డిప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వాయపించదు, హెచ్ఐవీ ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న దానిపై వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు చూడరాదన్నారు. సమాజంలో కలిసి జీవించాలన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, క్షయవ్యాధి సంబంధం గురించి, సుఖవ్యాధులు, చికిత్స గురించి కాండం యొక్క ఉపయోగాలు, హెచ్ఐవీ ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్టఈ మందులు, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్ధర్ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ గురించి అందరికీ అవగాహన చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిప్ సిబ్బంది ఏఎన్ఎంలు అనిత, ఓఆర్‌డబ్ల్యూ రంగన్న, బి.వెంకటేష్, ఎం.తులసి, ఓఆర్‌డబ్ల్యూ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**హోలహర్వి, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖ శాస్త్రవేత్త రాఘవేంద్ర అన్నారు. గురువారం మండలకేంద్రమైన హోలహర్వి, మెదేహాల్, చింతకుంట తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. పత్తి, కొర్ర, కంది తదితర పంటలను ఆయన పరిశీలించారు. పంటల సాగు వివరలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగుకు ముందు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఆయన రైతులకు సూచించారు. ప్రతి రైతు పంటల సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించు కోవాలన్నారు. అంతేగాకుండా ప్రతియేటా పంట మార్పిడి చేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు వ్యాప్తి చెందవన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈయన వెంట ఏఓ శివశంకర్, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ఇంద్రజ, సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నందవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః**

ఖరీఫ్‌లో అనావృష్టి, రబీలో అతిసృష్టి వర్షాలు ఎక్కువై నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి గురువారం పేర్కొన్నారు. ప్రతి వేరుశనగ, మిరప పంట రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలన్నారు. రైతులు పండించిన వేరుశనగ పంటను వర్షానికి తడిచాయని అమ్ముకోలేని దుస్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వమే పంట కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరీ హైస్కూల్ నందు ఉపాధ్యాయ దినోత ్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు జి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సర్వేపల్లి రాధకృష్ణను ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలన్నారు. సమకాలిన పరిస్థితులపై ఎప్పటికప్పుడు విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు ప్రధానోపాధా ్యయులని దుశ్యాలువతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీరాజరాజేశ్వరీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత పాటించాలి

**పాములపాడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మార్ ్పఎస్ జిల్లా నాయకులు స్వాములు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎర్రగూడూరు సమీపంలో తెలుగుగంగ బిలుకును కంకరగా మారుస్తున్న ప్లాంట్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపించిందని ఆరోపించారు. తెలుగుగంగలో బయటపడిన ఎర్రరాయిని కంకరగా చేసి జాతీయ రహదారి నిరా ్మణానికి వాడడం ఏమిటని ప్రశ్నించారు. కాల్వ పనుల్లో తేలిన ఎర్రరాయి నాణ్యతగా ఉండదని అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రోడ్డుకు ఇరువైపుల గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా తవ్వుతున్నారని విమర్శించారు. నేషనల్ హైవే అధికారులపై లోకాయుక్తాలో పిటిషన్ వేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**వెలుగోడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** భారత మాజీ రా ష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణ జన్మదినాన్ని పురష్కరించుకొని నిర్వహించే గురుపూజోత్సవాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ ఖాదర్ బాషలు, రిటైర్డు ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి ్, ఇక్బాల్, లింగన్నలను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు. అంతేకాకుండా విద్యార్థులు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** క్లస్టర్ విశ్వవిద్యాలయ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.వి సుబ్రమణ్యకుమార్ అధ్యక్షులుగా విచ్చేసి ఉపాధ్యాయుల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో మీరందరు కూడ ఉన్నతస్థానంలో ఉండాలని విద్యార్థులను ప్రొత్సహించారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.కె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయ గురు సంబంధాల గురించి చక్కగా తెలియజేశారు. కళాశాల ఉపాధ్యక్షులు డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి ఉపన్యాసిస్తు విద్యార్థుల యొక్క ఘనతను విద్యార్థుల యొక్క సృజనాత్మకతను గురించి తెలియజేశారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులకు పోటీలు నిర్వహించి అతిధుల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అధ్యాపకులందరికి విద్యార్థులు శాలువలతో, మెమోంటోలతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తమ అభిమానాన్ని చాటిచెప్పారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది.

## చెంచు విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి

**–నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి**

**కొత్తపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః** చెంచు గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతే ్యక కృషిచేస్తానని నంద్యాల పార ్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. గురువారం కొత్తపల్లి మండలంలో ఉన్న గోకవరం గ్రామంలో భక్తకన్నప్ప గురుకులంలో ఉపాధ్యాయ దినోత ్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మా ంద్ర శివానందరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం మాండ్రశివానందరెడ్డి, రిటైర్డు ఇంజనీర్ రఘురామయ్య, అవాస అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, అవాస కార్యదర్శి రఘురాములు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చెంచు గిరిజన విద్యార్థులు విద్యలో రాణించాలని విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల కోసం ప్రతే ్యకంగా పాఠశాలలు, హాస్టల్స్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదించాలన్నారు. గిరిజన పాఠశాలల్లో విద్యను అందించే ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుకూలంగా అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలన్నారు. తాను గిరిజన విద్యార్థులకు అండగా ఉంటానని ఏ అవసరం ఉన్నా విద్యార్థులు నేరుగా నాకు ఫోన్ చేయవచ్చని భరోసా కల్పించారు. గిరిజన విద్యార్థులను మంచి ఉన్నతస్థాయిలో చూసే విధంగా రాణించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత ్సవం సందర ్భంగా సన్మాన గ్రహితలు డిప్యూటి డిఈఓ సుమతి, రిటైర్డు ఎంఈఓ నాగేశ్వర్‌రావు, రిటైర్డు హెచ్‌ఎంలు శివరామిరెడ్డి, కమతం శంకర్‌లకు సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అవాస బృందం రామకృష్ణ, వాసుదేవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ కో–ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, మాజీ కన్వీనర్ జడ్ వెంకటరెడ్డి, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, రఫీ, బుచ్చిరెడ్డి, అమర్నాథ్‌యదవ్ నాగేశ్వర్‌రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**బనగానపల్లె, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మండలంలోని టంగుటూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శివశంకరుడు సూచించారు. గురువారం బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో పోషణ్ మహ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల్లోని అంగన్వాడీ టీచర్లు మరియు సీడీపీవో, మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ్ మహ్ కార్యక్రమం సెప్టెంబర్ నెలంతా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషణ్ మహ్ కార్యక్రమం మాతా శిశు మరణాలు తగ్గించడం, ఎదుగుదల లోపం తగ్గించడం, అనీమియా తగ్గించడం, సరైన వయస్సులో సరైన పోషకాహారం అందించడం లక్ష్యమన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పోషకాహార ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి సమాజంలోని ప్రజలు పాల్గొనేటట్లు చేయాలన్నారు. అలాగే



పోషకాహారమంటే ఏమిటి, పోషకాహారం తీసుకోకపోతే కలిగే నష్టాలు మరియు ఫౌండ్ డేస్ క్యాలెండర్ గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఉమామహేశ్వరి, ఆరోగ్య మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.5 లక్షలు సాయం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ రాయచోటి రామయ్య బ్యాంకు తరఫున విజయవాడ వరద బాధితులకు సాయం నిమిత్తం రూ.5 లక్షలు విరాళంగా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు ఆర్టీజీఎస్ ద్వారా పంపడం జరిగిందని బ్యాంకు సీఈఓ మురలీకుమార్ గురువారం తెలిపారు. అలాగే బ్యాంకు సిబ్బంది కూడా ఒకరోజు వేతనం రూ.40,378ను విరాళంగా ప్రకటించారన్నారు.

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం(ప్రాజెక్టు), సెప్టెంబర్05, ప్రభాతవార్త**

లోక కళ్యాణం కోసం ఈ శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు,ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరీతీరాన పీఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## విద్యను బోధించే ఉపాధ్యాయులే దేవుళ్లు..!

**ఆదోని,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**



కుల,మత వర్గ బేధం లేకుండా ప్రతి విద్యార్థి సమానమేనంటూ విద్యను బోధించే ఉపాధ్యాయులే దేవాని దేవుళ్లుగా భావించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని పురపాలక ఉన్నత పాఠశాల స్లిప్పర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు కల్లుబావి రాజు,తల్లిదండ్రులు అన్నారు. గురువారం ఆర్ఆర్లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు రమేష్నాయుడుతో పాటు తోటి ఉపాధ్యాయులను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆశయాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు ఎంతో భాద్యతతో విధులు నిర్వహించి ప్రతి విద్యార్థిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అతిరథమహారథులైన మేధావి వర్గానికి చెందిన ప్రతిఒక్కరు గురువు చేత విద్య నేర్చుకున్న వారేనని ఏమిచ్చినా గురువు రుణం తీర్చుకోలేమని అన్నారు. సంస్కృతిని గౌరవించడమే గురువు పూజ దినోత్సవం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతులుగా వెలిగించే విజ్ఞాన సూర్యులు ఉపాధ్యాయులు

**తుగ్గలి,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** విద్యార్థులను జ్ఞాన జ్యోతులుగా వెలిగించే విజ్ఞాన సూర్యులు ఉపాధ్యాయులని ఎంపిపి ఎర్రనాగప్ప అన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎమ్మార్సీ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారులు రమా వెంకటేశ్వర్లు,మాలతిల ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని తుగ్గలి,జొన్నగిరి,పెండేకల్లు ఆర్ఎస్ పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు జాకీర్ హుస్సేన్ ఉన్నత పాఠశాల,రాతన పాఠశాల బాలకృష్ణ,పర్లపల్లి పాఠశాల చంద్రమోహన్,లక్ష్మీతాండ పాఠశాల నాగేశ్వరమ్మ, పగిడిరాయి కొత్తూరు పాఠశాలల్లోని 5మంది ఉపాధ్యాయులకు ఎంపిపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాన దీపికలను పెండేకల్ ఆర్ఎస్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ను ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రేపటి సమాజాన్ని ఒక క్రమపద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి రేపటి తరానికి ప్రతినిధి అనే సత్యాన్ని ఉపాధ్యాయుడు మరువకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వపు విద్యార్థులు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారించుకొని పూర్వపు విద్యార్థుల సంఘం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డా.సర్వేపల్లి రాదక్రిష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు, పూర్వపు విద్యార్థులు ఎం.రామిరెడ్డి, వెంకట్రావ్, రంగయ్య, లక్ష్మీనారాయణ మాట్లాడుతు ఆనాడు ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యనే మా ఎదుగుదలకు తోడ్పడిందని అలాంటి గురువులను సన్మానించడం మాఅదృష్టంగా బావిస్తున్నామని ఉపాధ్యాయుల సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయ్యపురెడ్డి, వ్యాయామోపాధ్యాయులు డోరతి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## తెలిసి తెలియని వైద్యం చేస్తే ముప్పు తప్పదు..

**– పూర్తి అవగాహన ఉంటేనే వైద్య చికిత్సలు చేయాలి**

**– ఆదోని చర్మవ్యాధుల డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** ఆదోనిలోని అల్లోపతి వైద్య విద్యా పరిజ్ఞానం లేని ఇతర స్పెషాలిటీకి సంబంధించిన కొందరు ఆయుర్వేదిక్, హోమియో, యునాని అండ్ బ్యూటీషియన్ కోర్స్ చేసిన వారు చర్మవ్యాధుల నిపుణులుగా పెద్దగా పబ్లిసిటీ బోర్డులు వేసుకొని ట్రీట్మెంట్ ఇస్తున్నారని ఆదోని చర్మవ్యాధుల డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ చర్మవ్యాధుల గురించి తగిన అవగాహన, వైద్య విద్యా పరిజ్ఞానం లేకుండా ట్రీట్మెంట్ వల్ల ఇష్టానుసారంగా స్టెరాయిడ్స్ ఇవ్వడం, హాఫ్ నాలెడ్జ్తో తెలిసి తెలియని వైద్యం చేయడం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువ కావడం, వ్యాధి స్వరూపం కోల్పోయి సరైన చికిత్సలకు రెసిస్టెన్స్ రావడం జరుగుతుందన్నారు. తెలిసి తెలియని వైద్యం చేస్తే ముప్పు తప్పదన్నారు. కావునా ఈ విషయంపై తెలుసుకోవాలని, తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

## నెహ్రూనగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో అలరించిన విద్యార్థినీల సాంస్కృతిక కార్యాక్రమాలు

**పగిడ్యాల, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం పడమర నెహ్రూనగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీల సాంస్కృతికి కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా హుశేన్ అధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురష్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.ఈకార్యక్రమంలో ఉపాధా ్యయురాలు పద్మమ్మ, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, విదా ్యర్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కరువు,తుఫాన్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

2023ఖరీఫ్,రబీ సీజన్లలో కరువు,తుఫాన్లతో నష్టపోయిన రైతులకు పంటల భీమా,ఈ ఏడాది ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దేవనకొండ మండలంలోని తెర్నేకల్ సిపిఎం కార్యాలయ ఆవరణలో రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ప్రభుత్వం రైతులందరికి పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు తక్షణమే బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ గుండా పంట కాలువల నిర్మాణాలను పూర్తి చేసి రైతులందరికి సాగునీరు అందించాలన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9,10,17,18వ తేదీల్లో నిర్వహించే వినతులు,ఆందోళన,ధర్నా కార్యక్రమాల్లో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,కార్యదర్శి రామకృష్ణ,ఉపాధ్యక్షులు హనుమంతు,సి హనుమంతు,మండల అధ్యక్ష,కార్యదర్శులు సూరి,మహబూబ్ భాషా,బడేసాబ్, పరమేష్,నాయకులు శ్రీరాములు,బజారి,గాజుల శ్రీనివాసులు, పరాక్రమరాములు, లక్ష్మిరెడ్డి,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మంత్రాలయం,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామంవద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయం సిఐ పుల్లెంరామాంజులు గురువారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు వగరూరు గ్రామానికి చెందిన కురువ నరసన్న అనేవ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తున్నాడన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నామన్నారు.ఈ వ్యక్తివద్దనుండి 96 మద్యం టెట్రా పాకెట్లు,ఓ స్కూటర్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు.వీరివెంట ఎస్ఐ పరమేష్ నాయక్ సిబ్బంది రామకృష్ణ,బసప్ప,దశరథరాముడు తదితరులు ఉన్నారు.

## పేకాట కేసులో 9మంది అరెస్టు

**– 55,560లు స్వాధీనం**

**ఆలూరు,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణంలోని గురువారం గుంతకల్ రోడ్డులో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్తో పాటు సిబ్బంది దాడులు నిర్వహించగా ఆలూరుకు చెందిన శేఖర్,దేవిరెడ్డితో పాటు మరో 7మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.55,560ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సి వెంకటనరసింహులు తెలిపారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసనాయక్,ఎస్ఐ వెంకటనరసింహులు మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జాయింట్ కలెక్టర్ను కలిసిన మహేంద్రనాయుడు

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యను కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్రనాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**హొళగుంద,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. జడ్పిహెచ్ఎస్ స్కూల్ 2006కి సంబంధించిన విద్యార్థులు ఆనాటి హిందీ పండిట్ అయిన రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పెద్దహ్యాట మల్లయ్య,సుదర్శన్శెట్టి, వేణు,చిన్న మల్లయ్య, సాయిభేష్లు మాట్లాడుతూ గురుబ్రహ్మ..గురువిష్ణు..గురుదేవో..మహేశ్వరా..గురు సాక్షాత్..పరబ్రహ్మ..తస్మైశ్రీ..గురవే నమః..రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన హొళగుంద జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఎంతో నిబద్ధతో ఎంతో వాస్తల్యంతో ఆనాడు మాకు పాఠాలు బోధించిన గురువులందరికి పాదాభివందనం తెలియజేశారు. దేశ ప్రధాని అయినా..రాష్ట్రపతి అయినా..ముఖ్యమంత్రి అయినా..ఒకనాడు గురువు దగ్గర విద్యార్థి అన్నారు. దేశం ఉన్నతంగా ఎదగాలంటే గురువు అనే వ్యక్తి చాలా ముఖ్యమన్నారు. అలాంటి గురువులను గౌరవించడం మన భాద్యత అని ఆ అవకాశం తమకు దక్కినందుకు చాలా సంతోషంగా,గౌరవంగా భావిస్తున్నామన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గురువృత్తి చాలా పవిత్రమైనదన్నారు. శిష్యబృందం అనేది ఎనలేని సంపదగా భావిస్తున్నానన్నారు. సొంత పిల్లల్లానే విద్యార్థుల ఎదుగుదలని ఎక్కువగా కోరుకుంటారన్నారు. ఎక్కడికి వెళ్లినా పలకరించే విద్యార్థి సంపద మాకు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల ఎదుగుదలే తమ ఎదుగుదలగా భావించే గురువుగా నేను సంతోషపడుతున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగులు,మిత్రులు కృష్ణ,గాది,రామ్రెడ్డి,మంజు,సత్య,సిద్దిలింగ,ఎస్ఎఫ్ఐ నాగరాజు,వెంకటేష్శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** వర్షానికి కింద పడిన వీధి స్తంబాలను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ యువకునికి గాయాలు అయిన సంఘటన మండలంలోని ముసలిమడుగు గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చైతన్య గౌడ్ అనే యువకుడు తీగలను సరిచేసేందుకు కూలీ పనులకు వెళ్లాడు. తీగలను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘతానికి గురయి చేతికి, కాలికి గాయాలు అయ్యాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో ఆ యువకున్ని స్తంబంపైకి ఎక్కించి ఆ యువకుని ప్రాణాలతో చేలగాటం అడారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఆ యువకున్ని చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల్లో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించుకొని ఉపాధ్యాయ దినోత ్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర ్భంగా సంతజూటూరు జడ్పీహెచ్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యారు ్థలు కలిసి సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారు ్థల్లో ఉన్నటువంటి అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించే జ్ఞాన జ్యోతులు వెలిగించే వాడేవారని విద్యార్థులను క్రమశిక్షణతో నడిపిస్తు మాతృబాష గొప్పదనాన్ని విద్యార్థులకు వివరిస్తు ఉపాధ్యాయ జీవితం గొప్పదన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారన్నారు. విద్యార్థులు బాగచదివి గొప్ప గొప్పస్థాయిలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సన్మానం

**పత్తికొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణంలోని పాతపేట ఉర్దూ బాయ్స్ స్కూల్లో హెచ్ఎం ఏక్బాల్,టీచర్ మహబూబ్భాషాలకు టీచర్స్డే సందర్భంగా మండల కోఆప్షన్మెంబర్ ఇబ్రహీం శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్,ఫరూక్,నిజమిసాబ్, హరూన్భాషా,శంషాబాద్ బేగం తదితరులున్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– మధు ఆస్పత్రి అధినేత డాక్టర్ మనోజ్కుమార్రెడ్డి**

**– మధు ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన**

**ఆదోనిలీగల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** ఆదోనిలోని మధు ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఏజెంట్స్ డే, బీమా వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ మనోజ్కుమార్రెడ్డి తెలిపారు. ఎల్ఐసీ ఏజెంట్లు, కార్యాలయ సిబ్బందికి ఉచిత వైద్యం, చికిత్సలు నిర్వహించారు. టూడీ ఈసీజీ, షుగర్, బీపీ, కిడ్నీ సంబంధిత వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్యచికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్కుమార్రెడ్డి మాట్లాడుతూ మధు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉద్యోగులు, ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఎప్పటికప్పుడు ఉచిత వైద్యశిబిరాలను చేపడతామని చెప్పారు. ఉచిత వైద్యశిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మణెప్ప, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ ఖాజామొద్దీన్, కడప డివిజన్ అధ్యక్షులు జయభారతిరెడ్డి, మధు ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ సునీల్కుమార్, ఎల్ఐసీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

**పత్తికొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి నాలుగుస్థంబాల మండపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 100రోజుల్లోపే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచేశారన్నారు. తక్షణమే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందచేశారు.సిపిఐ పట్టణ,మండల కార్యదర్శులు రామాంజనేయులు, రాజాసాహెబ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,సభ్యులు గురుదాస్,కారన్న,తిమ్మయ్య, పెద్దఈరన్న, కొత్తపల్లి,పందికోన సిపిఐ శాఖ కార్యదర్శులు గిడ్డయ్యగౌడ్,జొహరాపురం కాశీ,పెద్దహుల్తి శాఖ కార్యదర్శి రాజప్ప,ప్రజాసంఘాల నాయకులు నెట్టికంటయ్య,అల్తాఫ్,పెద్దయ్య,శ్రీనివాసులు,నాగిరెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.6వేలు ఆర్థిక సహాయం

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం విబిఆర్ పాఠశాల తరపున రూ.6వేలు సిఎం రిలీఫ్ ఫండ్కు ఫోన్పే ద్వారా పంపించడం జరిగిందని విబిఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండల కేంద్రంలోని విబిఆర్ పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు సుభాన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జీవిత విషయాలను ఉపాధ్యాయుని యొక్క విలువలను గూర్చి విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, ప్రశాంత్కుమార్, మనోహర్,గోవర్ధన్,శైలజ,శిల్ప,అరుణ రాధ,అనూష పాల్గొన్నారు.

## జీవన్జ్యోతి విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**నందికొట్కూరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని జీవన్జ్యోతి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.చరణ్పాల్ జంప్ రోప్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జ్యోతిష తెలిపారు. ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు మహారాష్ట్రలో నాందేడ్లో జరగబోవు జంప్ రోప్ జాతీయ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపిక అయిన క్రీడాకారుని ప్రధానోపాధ్యాయులు సిస్టర్ విజిత, వ్యాయామోపాధ్యాయులు శ్రీనువాసులు,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## గురువులను సన్మానించడం అభినందనీయం

**దేవనకొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దే గురువులకు గ్రామ సర్పంచ్ అరుణ్కుమార్ తన సొంత ఖర్చులతో సన్మానించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారులు తిమ్మారెడ్డి,విజయనిర్మల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి,ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగవేణిలు పేర్కొన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఎంపిపి స్కూల్ ఆవరణలో గురుపూజోత్సవాన్ని గ్రామ సర్పంచ్ అరుణ్కుమార్ అధ్యక్షతలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు విరుపాక్షిరెడ్డి,పోల్ గ్రామంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 70మంది ఉపాధ్యాయులను పూలమాల, దుశ్శాలువా,మొమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి,వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్రెడ్డి,జనసేన ప్రతినిధి శేషాద్రిరెడ్డి, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,ఎస్ఆర్ఈజిఎస్ ఇంజనీర్ మధు, ఉప సర్పంచ్ బెల్ ఈరన్న,మాజీ ఎంపిటిసిలు చాప ఈరన్న,రఘువేంద్ర,విద్యాకమిటీ చైర్మన్ మంచాల రాముడు,గ్రామపెద్దలు ఏసేపు,నాగన్న,అడివన్న,లింగన్న,వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు పంటనమోదు తప్పక చేసుకోవాలి

**పత్తికొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

ప్రతిరైతు పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నహుల్తి,జూటూరు,దేవనబండ,నలకదొడ్డి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే గ్రామాల్లో ఈక్రాప్ బుకింగ్పై తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఈక్రాప్ బుకింగ్ చేయని వారిని గుర్తించి త్వరగా పూర్తి చేయాలని రైతు సేవా సిబ్బందికి ఆదేశించారు. అలాగే పంటనమోదు చేసిన రైతులందరు వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ మరియు గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్లకు ఈకెవైసి తప్పనిసరిగా చేసి విఆర్ఓ అథెంటికేసన్ కూడా అందరికి పూర్తి చేసి ఈ నెల 15వ తేదీలోపు కచ్చితంగా పంటనమోదు చేసుకున్న రైతులందరికి ఈకెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. పంటనమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం అందించే అన్ని పథకాలకు అర్హులవుతారన్నారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది, విహెచ్ఏలు ఉమలత,వాణి,విఏఏ సూర్యప్రకాష్ రెడ్డి,ఎంపిఈఓలు మహబూన్ని,రాధాబాయి,రైతులు పాల్గొన్నారు.

## రెండోరోజు విరాళాల సేకరణ

**హొళగుంద,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయానికై హొళగుందలో వరద బాధితుల సహాయ సమాఖ్య ఆధ్వర్యంలో రెండోరోజు గురువారం విరాళాల సేకరణ చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు కూడా మేముసైతం అంటూ తమకు తోచిన నగదు సహాయాన్ని అందించడానికి విద్యార్థిని,విద్యార్థులు ముందుకొచ్చి సహాయం చేయడం జరిగింది. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయురాలు,సిబ్బంది కూడా సహాయం చేయడం జరిగింది. వరద బాధితులకు సహాయం చేసినందుకు హొళగుంద వరద బాధితుల సహాయ సమాఖ్య గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మత,రాజకీయ, విద్యార్థి,యువజన సంఘాలకు అతీతంగా కుటుంబ సభ్యులుగా వరద బాధితులకు సహాయంగా నగదు,బియ్యం విరాళంగా అందించి మానవత్వాన్ని బ్రతికిద్దామన్నారు. ఇసుక రేణువల్లా ఏకమై సాటి మానవుడికి సహాయపడడమే సర్వధర్మాల సారం అన్నారు. ఈ నగదు,బియ్యం విరాళాల సేకరణ కార్యక్రమంలో వరద బాధితుల సహాయ సమాఖ్య కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువత కుల,మత,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరు పాల్గొన్నారు.

## మిల్టన్ గ్రామర్ హైస్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవం

**ఆదోని రూరల్,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

పట్టణంలో మిల్టన్ గ్రామర్ హైస్కూల్ నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రవచనకర్త సుస్వరం నాగరాజు హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత విశేషాలను పిల్లలకు వినిపించారు. అలాగే తన చక్కనైన గాత్రంతో ఒక పాటను పాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ రమేష్బాబు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి విద్యార్థులు ఎప్పటికీ ఆయన సేవలను మరువరాదన్నారు. పిల్లలు రేపటి పౌరులు అనడానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ నిదర్శనమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పదని సంపదలు ఉంటే ఏనాటికైనా కరిగిపోవచ్చని కానీ విద్య నేర్పినవాడు గొప్పవాడు కాగలడని తెలిపారు. అలాగే కబీర్దాస్ సూక్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో మోహన్రావు మాట్లాడుతూ నేటి పిల్లలకు చదువుతో పాటు సంస్కారం కూడా అవసరమన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

**తుగ్గలి,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య,పేద,మద్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధరలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,మండల అధ్యక్షుడు సుల్తాన్,జిల్లా నాయకుడు రోల్లపాడు వెంకటేష్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలు తగ్గించాలని,అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని,అధిక వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలన్నారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్రప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రాష్ట్రాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నాగరాజు,మాబుపీరా,నాగరాజు, సూరన్న,ఏఐవైఎఫ్ నాయకులు అనుమేష్,వినోద్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్నఅన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ పుల్లెం రామాంజులు అన్నారు.గురువారం మాధవరం గ్రామంలోని పోలిస్ స్టేషన్లో ఆయా గ్రామాల ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదిన వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు.వినాయకుల ఆవిష్కరణకు తప్పకుండా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.వినాయక మండపాలవద్ద డిజెలను అధిక సౌండ్లతో వాడరాదన్నారు.గ్రామ ప్రజలకు ఇబ ్బందులు లేకుండా పూజలు చేసుకోచ్చన్నారు.తప్పకుండా పోలీసుల నిబంధనలు పాటించాలన్నారు.లేనిపక్ష ంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ పరమేష్ నాయక్,ఏఎస్ఐ బందేనవాజ్ సిబ ్బంది గురుమూర్తి,వీరాంజినేయులు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గురువు సూర్యుడి వంటివాడు..

**పత్తికొండ, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

గురువు సూర్యుడి వంటివాడని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం భ్రమరాంబ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్స్డేను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువు సూర్యుడి వంటివాడని తన జ్ఞాన వెలుగులతో మనల్ని నిత్యం ప్రకాశించేలా చేస్తాడని తెలిపారు. గురువులు పాఠాలతో పాటు గుణపాఠాలు,జీవిత పాఠాలు బోధిస్తారన్నారు. ప్రతిభను గుర్తించి శిక్షణనిస్తారన్నారు. అలాగే తప్పుచేస్తే శిక్షిస్తారన్నారు. అనుకున్నది సాధించడానికి ప్రోత్సహించేది కూడా గురువేనన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి గురువులకు సన్మానం చేశారు. అమ్మాయిలు అనేకమంది సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## తుగ్గలి రైల్వే అండర్బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**తుగ్గలి, సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలిలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,మండల అధ్యక్షుడు సుల్తాన్,జిల్లా నాయకుడు రోల్లపాడు వెంకటేష్లు డిమాండ్ చేశారు. గురువారం తుగ్గలిలోని రైల్వే అండర్బ్రిడ్జి వద్ద సిపిఐ ఆధ్వర్యంలో గ్రామపెద్దలు,ప్రజల సమక్షంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. బ్రిడ్జి వద్ద బురద రోడ్డులో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు నుండి మంత్రాలయం వెళ్లే రహదారి తుగ్గలి రైల్వే అండర్బ్రిడ్జి వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జిలో వర్షపునీరు చేరి బ్రిడ్జికి ఇరువైపులా పెద్దగోతిగా మారి ప్రయాణికులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. బ్రిడ్జిలోకి వస్తున్న వర్షపునీరు ఎటుపోవడం లేదని గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య ఇలాగే ఉన్నా రైల్వే అధికారులు కానీ ఆర్అండ్బి అధికారులు కానీ పట్టించుకోవడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నాగరాజు,మాబుపీరా, సూరన్న, నాగరాజు, హనుమేష్,చిరంజీవి,వినోద్తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన వైసిపి నాయకులు

**తుగ్గలి,సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** తుగ్గలి నూతన ఎస్ఐగా కృష్ణమూర్తి ఇటీవల భాద్యతలు చేపట్టారు. అయితే గురువారం రాంపల్లి,పెండేకల్ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు రాంపల్లి రాజు,తిమ్మప్ప,రామకృష్ణలు నూతన ఎస్ఐ కృష్ణమూర్తిని కలిసి పూలమాల వేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికి అందుబాటులో ఉంటూ పోలీస్స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్య కఠినంగా వ్యవహరించాలని కోరారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్యబోధించి బావితరానాకి బాట వేయండి




**నంద్యాల, సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి**

విద్యార్థులకు ఉత్తమ విద్యను నేర్పించి బావితరానికి బాటు వేయించాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ కోరారు. ఉపాద్యాయ దినోత్సవమును పురస్కరించుకుని కలెక్టరేట్లలోని సెంటినరీ హాల్లో డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భముగా మంత్రి మాటాడ్లడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నైపుణ్యముగ గల ఉపాద్యాయులు ఉన్నారని పిల్లలకు ఉత్తమ విద్యనందిస్తూ వారి,బంగారు భవిషత్తుకు బాటు వేయాలన్నారు. తాను రాజకీయాల్లో ప్రవేశించడానాకి ప్రదాన కారణము గురువులేనని వారికి పాదాబివందన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరు రాదాకాష్ణన్ ఉపరాష్ట్రపతి,రాష్ట్రపతి గా దేవానికి ఎన్నో సేవలందిం చారన్నారు. అందుకే అయన జన్మదినమును ఉపాద్యాయదినోత్సవముగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా ప్రజలందరి అశీస్సులతో తాను మంత్రిగా స్వీఖరుగా అనేక పదవులు అలంకరించి జిల్లాలో అనేక అబవృద్ది కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాజకీయాలుమార్చాలన్న ఉపాద్యాల చేతిలోనే ఉందని మంత్రి సూచించారు. ప్రస్తుము రాష్ట్రంలో బారీ వర్షాలు వరదలు వల్ల కిగ్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గం రాత్రింబగళ్లు శ్రమిస్తూ వరద బాదితులను అదుకుంటున్నా రన్నారు. సేవా దృర్పదముతో బాదితులను అదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పెంచన్లు, ఉపాద్యాయ సంఘాలు అందరూ కూడా ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించినందుకు మంత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని ప్రముఖులు దాతులు ముందుకొచ్చి వరద బాదితులును అదుకోవాలని మంత్రి సూచించారు. కలెక్టరు మాట్లాడుతూ ఉపాద్యాల వృత్తి ఎంతో పవిత్రమైదని పిల్లలకు మంచి విద్యతోపాటు సృజనా ఓమతకతను ,నైపున్యతను వెలికితీస్తూ నచి ్చన రంగంలో స్థిరపడేలా ఉపాద్యాయులు కృషి చేయాలన్నారు. సమాజ భవిషత్తు అంతా విద్యార్థులు చేతుల్లోనే ఉందని చదువుతో పాటు వినయం విదేయత సంస్కారము తదితర సుగుణాలు నేర్పించాలన్నారు. ఎంపిక చేసిన వారే ఉత్తమ ఉపాద్యాయుడు కాదని ప్రతిఒక్క ఉపాద్యాయుడు ఉత్తమ ఉపాద్యాఉడేఅన్నారు. గతంలో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత 85శాతము ఉందని తెలిపారు. ఈ ఏడాది ఖచ్చితంగా 100శాతము ఉత్తీర్ణత సాదించేలా ఉపాద్యా యులు ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ఈకార్యక్రమంలో శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టరు శివరాం, డిసిహెచ్‌యస్ జఫ్రురుల్లా డివిఈఓ సున్నీడితో సుదాకరరెడ్డి పాల్గొన్నారు. అనంతరము 59మంది ఉత్తమ ఉపాద్యాయులను సన్మానించి మెమెంటోలను అందించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోండి

- : శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఆ బాధ్యత కమిటీ సభ్యులదే
- : అన్ని కుల మతాలకు అతీతంగా ప్రత్యేక సమావేశం
- : ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాసు



**ఆత్మకూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

అన్ని కుల మతాలకు అతీతంగా వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకోవాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామంజి నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాసు లు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని ఎం ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అన్ని కులమతాలకు అతీతంగా ప్రత్యేక సమావేశని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భక్తితో భక్తాదులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించుకునే విధంగా ముందుకు వెళ్లాలన్నారు నిమజ్జనం రోజున మద్యం సేవించి వినాయక మండపాల దగ్గర శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలకు సైలెన్సర్లు తీసి వాహనాలను నడిపితే మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు పోలీసులు నిషేధించిన అనుమతులనే నిమజ్జనం రోజున ఊరేగింపుగా ఉత్సవాలు కొనసాగించాలని చెప్పారు అనుమతులు లేని రికార్డింగ్ డ్యాన్సులు డిజె సౌండ్ లు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఏవైనా పండగలు వస్తే పట్టణంలో అన్ని కులమతాలకు అతీతంగా జరుపుకునే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు వినాయక మండపాల దగ్గర కమిటీ సభ్యులే రాత్రివేళ సమయంలో వచ్చే భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని వివరించారు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని ప్రత్యేక సమావేశంలో అన్ని కుల మతాల సామాజిక వర్గాల ప్రజల కు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రత్న రాధిక ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఆత్మకూరు అర్బన్ సీఐ ఓబులేసు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి మరియు వివిధ సామాజిక వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రోజా చిల్లర రాజకీయలు మాని వరద బాదితుల వద్దకురా..




**నంద్యాల, హస్పటల్ ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

రాష్ట్రంలో వరదలతో జనము అలాడుతుంటే 74 సంవత్సరాల వయస్సులో బాదితుల కోసం తిరుగు తున్న నాయకుడిపై నిందలు వేయము ఏమిటి రోజా నీ చిల్లలర రాజకీయాలు అపి అలాగే నీవు మేకప్ వేయడం మాని విజయవాడకు రావాలని నంద్యాల పార్లమెంటు మెంబరు బైరెడ్డి శబరి ఘాటుగా హెచ్చరించారు. వైసిపి పాలన వల్లనే విజయవాడు నేడు ఈ గతి పట్టిందనిఅన్నారు. 5సంవత్సరాలు ప్రజలు కనిపించలేదు. గేటు కొట్టుకుని పోతే ముఖ్యమంత్రి చెయి ఊపి వెళ్లారు.వారు చెయి ఊపడమువల్లనే ప్రజలు 11 సీట్టు ఇచ్చారన్నారు. రోజా మీ రోల్ ఏమిటి మీరు చెనైలో ఉంటున్నావు. నీకు ముచ్చుమరి గురించి ఏమి తెలుసు నీకు చేతనైతే ముచ్చుమరికి రావచ్చు కదా. అలాగే నేడు విజయవాడకు ఎందుకు రాలేదు. రోజా నీ మేకప్‌కే సగం సమయం ముగుస్తుంది. అలాగే ఇంత జరుగుతున్న మీరు ఒక్కపైసా ఏమైన సహాయం చేశారా? అలాగే మాజీ ముఖ్యమంత్రి మతి స్థిమితము లేకుండా మాట్లాడుతున్నారు.అందుకే అయన లండన్‌లో వైద్యము చేయించుకుంటున్నారా అందుకే అక్కడేనేవైసిపి పార్టి ఏర్పాటు చేయాలని మితవు పలికారు.మీకు చేతనైతే వచ్చి సహాయం చెయ్యడి లేక పోతే మేకప్ వేసుకుంటు కూర్చోవాలని అన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నరసింహులుకు సన్మానం



**ఆలూరు,సెప్టెంబరు 5,ప్రభాతవార్త**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అరికెర అంబేద్కర్ గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నరసింహులును గురువారం కర్నూలులో జిల్లా కలెక్టర్ రంజిత్‌భాష,ఎంపి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,డిఈఓ,గురుకుల కోఆర్డినేటర్ శ్రీదేవిలు శాలువా కప్పి మొమెంటో అందచేసి పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో తెలుగు ఉపాధ్యాయుడుగా సేవలందిస్తూ విద్యార్థులతో మమేకమై వారి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అలాగే గురుకుల పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహకారం అందించారని తెలిపారు. పదిమందికి విద్యనందించి దాని ద్వారా విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడుపుటయే కాక తోటి ఉపాధ్యాయులతో స్నేహభావం కలిగి పాఠశాల,విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ్ 'సమాగం'లో పాల్గొన్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః**

రాష్ట్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి టీజి భరత్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి షియూస్ గోయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ్ సమాగంలో పాల్గొన్నారు. వివిధ రాష్ట్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రులు పాల్గొన్న ఈకార్యక్రమంలో వాణిజ్య సరిళీకరణ విధానాల (ఈజ్ అఫ్ డూయింట్ బిజినెస్) గూర్చి చర్చించారు. జితిన్ ప్రసాద్ సహాయ మంత్రి, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ వారు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ 2016లో నుండి ఏపీ ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి పటిష్ట నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతంగా సాధించడానికి అడుగులు వేసో ్తందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



## శ్రీశైలంలో నకిళి ఆర్.ఎస్.ఐ కటకటాలపాలు



**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టేంబర్05,ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రం మహాబుబాబాద్ జిల్లా,వినుగుర్తి మండలం,చెట్లపుప్పారం గ్రామంకు చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి నేను సైబరాబద్ కమీషనరేట్‌లో ఆర్.ఎస్.ఐగా విధులు నిర్వర్తిస్తునాన్ని నకిళి గుర్తింపు కార్డు చూపించి శ్రీశైలం పోలిసులనే బురిడికోట్టించిన ఘనుడి బాగోతంను శ్రీశైలం పోలిసులు బట్టబయలు చేసారు.ఈ విషయంను గురువారంనాడు స్థానిక శ్రీశైలం సర్కిల్ ఇన్ ్స పేక్టర్ ప్రసాదరావు విలేఖర్ల సమావేశంలో వివరాలు వెల్లడిపరిచారు.వివరాల్లోకి వెళితే నకిళి ఘనుడు ఎకంగా శ్రీశైలం పోలిస్ గెస్ట్‌హౌస్ నందు విడిది పొంది,ప్రోటోకాల్ దర్శనం కూడా చెయించుకోనడం జరిగిందని ఈ నకిళి పోలిసు వ్యవహరం అనుమానస్పదంగా ఉండడంతో విచారణ జరుపగా ఈయన నకిళి పోలిస్ అని వెల్లడిఅయిందని వివరించారు.వెంటనే ఈయనను అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.మరింత లోతుగా తెలంగాణా పోలిసులకు సమాచారం తెలపడంతో గతంలో కూడా ఘటకేశ్వరం పోలిస్‌స్టేషన్‌లో కూడా మొసం చేయడం జరిగిందని తెలిపారు.తదుపరి ఈ నకిళి ఆర్.ఎస్.ఐ.పై కేసు నమొదు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని పేర్కన్నారు.

## వరద బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్05 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కురుస్తున్న భారి వర్షలకు అతలకుతలము అయిన విజయవాడ తదితర ప్రాంతములో ప్రాణాలతో బయట పడుతూన్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చోరవతో సహయ సహకారులు అందిస్తునందన్న మూడు నెలల జీతాని రూ తన వంతుగా 5లక్షలు ప్రభుత్వనికి ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా నందవరం మండలనికి చెందిన టిడిపి నాయకులు ఈరన్నగౌడ్ ఎమ్మెల్యేబాటాలో తనవంతు సహయంగా అందిస్తున్నందుకు ఎంతో అనంద పడుతునాన్నరు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తను ఎమ్మెల్యేగా అయి 3నెలలు అయిన జీతాని చెక్ ద్వారా ఇవ్వడం ఎంతో సంతోషముగా ఉందని రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని తనవంతు సహయములు అందించి వారికి తోడ్పుటును అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు, ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**బీసి వెల్ఫేర్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష :** బిసి వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ సంబంధిత శాఖాల అధికారులతో సమీక్ష సమావేశని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిలుపుదల చేసిన డైట్ చార్జీలు కూడా కూటమి ప్రభుత్వం వేయడం జరిగిందన్నారు, బిసి,ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాదన చేయడం జరిగిందని తెలిపారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని నూతనంగా 5కు పైగా హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాదన చేయడం జరిగిందని తెలిపారు, ఈకార్యక్రమంలో ఎస్సీ వెలే ్ఫర్ జెడి రంగలక్ష్మి, బిసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**గడివేముల, సెప్టెంబర్05, ప్రభాతవార్త;**

గడివేములలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని గురువారంనాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.13.50 లక్షలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నేటి యువత, విద్యార్థులు, విద్యావంతులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారి ప్రకాష్, ఏఈ మధుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల జోజప్ప, గడివేముల గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరెడ్డి, మాజీ గ్రంథాలయ అధికారి కృష్ణారెడ్డి, ఎమ్మార్వో విద్యాసాగర్, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, మురళీరెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ దృక్పదంతో వరద బాధితులను ఆదుకుంటాం

**– టిడిపి బిసి యాదవ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః**

వరదలతో అతలాకుతలమై కనీస అవసరాలు లేక అల్లాడిపోతున్న విజయవాడ వరద బాధితులకు తమవంతు సహాయం అందించమని సిఎం చంద్రబాబు నాయుడు, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిల పిలుపుమేరకు డోన్ నియోజకవర్గ ప్యాపిలి మండలం టిడిపి నాయకులు వై ప్రభాకర్‌రెడ్డి, టి శ్రీనివాసులు, జి రామసుబ ్బయ్య, జి అంకిరెడ్డి, ఎన్ నాగేంద్ర, ఖాజా ప్రిన్సిపాల్ మధు, సుదర్శన్, రాజశేఖర్, హనుమప్ప, దస్తగిరి, ఎస్కే వలి, కడితం ప్రతాప్, కిట్టు, ఎం కృష్ణయ్య, కొంగనపల్లి ప్రతాప్, హార్ష, పోదొడ్డి పుల్లారెడ్డి మొదలైన వారు రూ.2 లక్షల విలువచేసే నిత్యావసర సరుకులు, వంట పాత్రలు, బట్టలు మరియు మందులు పంపిణి చేయడానికి 500మందితో 1000 కిట్లను తయారు చేయించడం జరుగుతుంది. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు 1000 కిట్ల లారీని జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని ఈసందర ్బంగా వై నాగేశ్వర్‌రావు యాదవ్ తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉపాధ్యాయురాలికి అవార్డు



**గడివేముల, సెప్టెంబర్05, ప్రభాతవార్త;**

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా గడివేముల మండలంలోని గని గ్రామంలోని ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న జీనత్‌జహాన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యింది. ఇందులో భాగంగా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. స్థానిక ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు.

## మట్టి విగ్రహాలు పంపిణి చేసిన సి.ఐ.



**నందికొట్కూరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రతి సంవత్సరం గోవుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఐ. మాట్లాడుతు గణేష్ ఉత్సవం నిర్వాహకులు, ఇళ్ళలో ఇళ్ళలో వినాయకుడి విగ్రహన్ని పెట్టే వారు మట్టి వినాయకుడిని పెట్టుకొని పూజించి వాతావరణ కాలుష్యా నివారణకు తోడ్పాలని ఆయన తెలిపారు. భక్తులకు ప్రతి ఏడాది గోవుల సంఘం కమిటీ వారు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను ఇవ్వడం హార్షణీయమని ఆయన తెలిపారు.

## వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోండి

**- ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్**



**వెలుగోడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్తః**

వినాయకచవితి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని సాయిబాబా ఆలయం నందు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అలాగే మండపాల వద్ద ప్రతే ్యక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. అందరు సమన్వయంతో నిమజ్జనాన్ని ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈసమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎస్ఐ విష్ణు నారాయణలు పాల్గొన్నారు.

## షాదిఖానాకు నూతన కమిటీని ఏర్పాటు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

పట్టణంలో వివాదాస్పకంగా ఉన్న ముభారక్ షాధికానాకు నంద్యాల జిల్లా కలెక్టర్ కారా ్యలయం నుండి నూతన కమిటీ ఏర్పాటు అయినట్లుగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ముస్లీం పేద కుటుంబాలు ఉచితంగా వివాహా ఇతర కార్యక్రమాలు జరుపుకునేందుకు టిడిపి హాయాంలో షాదిఖానా నిర్మించారు. గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు దానిని స్వాధీనం చేసుకొని వ్యాపార కేంద్రంగా మార్చాని ఆరోపణలు వచ్చాయి. ఇటీవలే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరెడ్డి దానిని స్వాధీనం చేసుకొని ఎన్.టి.ఆర్.షాధిఖానాగా మార్చారు. అప్పటి నుండి టిడిపిలోని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ అనుచరులకే దక్కాలని పావులు కదుపుతు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వివాదం తీవ్రతరమైంది. ఎట్టకేలకు గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వర్గానికి చెందిన వారు నూతన కమిటీగా నియమితులైనట్లుగా ఉత్తర్వులు వచ్చాయి. కమిటీ మెంబర్లుగా షేక్ చాంద్‌బాష,్ షేక్ ముర్తుజావలి,డి. సత్తార్‌మియ్యా, షేక్. మహబూబ్‌బాష, శ్రీమతి ఆశాభీ, షాజిద్, డా.సునిల్‌ఖన్నా నియమితులయ్యారు. నూతన కమిటీ షాధిఖానాను గురువారం స్వాధీనం చేసుకోవడంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు.

